
క్లుప్తంగా

నేడు గోరంట్ల శ్రీలక్ష్మీమాధవుల కల్యాణం



ఉత్సవమూర్తులైన శ్రీలక్ష్మీ, భూదేవి మాధవస్వామి

కోడుమూరు రూరల్ : మండలంలోని గోరంట్లలో వెలసిన శ్రీలక్ష్మీమాధవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత(బుధవారం తెల్లవారుజామున) చిత్తా నక్షత్రయుక్త కుంభలగ్నమందు శ్రీవారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించేందుకు దేవదాయ శాఖాధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కల్యాణమనంతరం స్వామి అమ్మవార్ల గరుడోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కోడుమూరు రూరల్ : ప్రజలంతా క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోడుమూరు పీహెచ్‌సీ లోకెటెడ్ వైద్యాధికారి డాక్టర్ మదనశేఖర్ సూచించారు. సోమవారం కోడుమూరు-1,2,3 గ్రామ సచివాలయాల పరిధిలో ప్రజలకు ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ వారానికి మించి దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, గళ్లలో రక్తం పడడం వంటి లక్షణాలతో బాధపడుతుంటే వెంటనే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని చెప్పారు. శిబిరంలో 111మందికి ఎక్స్‌రేలు తీశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్స్ కమాల్ సాహెబ్, ఉమాబాయి, ఎస్‌టీఎస్ వెంకటేశ్వర్లు, రేడియో గ్రాఫర్ శ్రీనివాసులు, ఎస్‌టీఎల్‌ఎస్ రామమహేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

శకునాలలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



స్వాముల వారి హారతులు పొందుతున్న భక్తులు

ఓర్వకల్లు: సర్వ తీర్థాలు సేవించినా, వేదాలను వల్లించినా సత్యంతో సమానం కావని, అన్ని ధర్మాల కంటే సత్యమే గొప్పదని తిరుమల తిరు పతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శకునాల గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచు జంగం రాధిక, ఎంపీటీసీ సభ్యులు వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఆరవీటి రమేష్‌శెట్టి, రామసుబ్బారెడ్డి, రామిరెడ్డి, ప్రతాపరెడ్డి, బాలగంగాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కర్నూలు ప్రజల తాగునీటి అవసరాల కోసం కేసీ కాల్వకు సోమవారం 81 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 0.050 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

నేడు సీ క్యాంపు రైతుబజారు బంద్

కర్నూలు(అగ్రికల్చర్): ఈ నెల 26న కర్నూలు నగర ంలోని సి.క్యాంపు రైతుబజారును ఒక్కరోజు బంద్ చేస్తున్నట్లు ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, హార్టీకల్చర్ కన్సల్టెంటు శివకుమార్ తెలిపారు. నిత్యం రద్దీగా ఉండే రైతు బజారులో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా మంగళవారం సెలవు ప్రకటించినట్లు వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని రైతులు, వినియోగదారులు గమనించాలని కోరారు. బుధవారం నుంచి రైతుబజారు యథావిధిగా పనిచేస్తుందని వెల్లడించారు.

థీమాటిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

కర్నూలు(అగ్రికల్చర్): స్థానిక కొండారెడ్డిబురుజు సమీపంలోని లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం దగ్గర థీమాటిక్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దీనిని సోమవారం ఆ ఎంపోరియం మేనేజర్ బి.తిమ్మయ్య ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, లెదర్ పప్పెట్, టెర్రకోట కుండలు తదితరవి ఉన్నాయి. హస్తకళలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్ ఈనెల 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మేనేజర్ తెలిపారు. లేపాక్షి ఎంపోరియంలో లభించే వస్తువులపై 10 శాతం నుంచి 40 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు.

సంక్షేమసారథికి ఘన స్వాగతం పలుకుదాం

- 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రను జయప్రదం చేయండి
- కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావాలి
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మేమంతా సిద్ధం స్టిక్కర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

పాణ్యం : ఈనెల 28న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రను జయప్రదం చేయాలని, పాణ్యం నియోజకవర్గం తరఫున సంక్షేమసారథి సీఎంకు ఘనంగా స్వాగతం పలుకుదామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మండలంలోని అన్ని గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు. 'మేమంతా సిద్ధం' స్టిక్కర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే అతి తక్కువ సమయంలో సంక్షేమ పాలకుడిగా, పేదల పెన్నిధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం గ్రామాల వారీగా సమీక్ష చేపట్టారు. సాయంత్రం 4గంటలకు నంద్యాలలో నిర్వహించే సభకు వేలాదిగా తరలి రావాలన్నారు. సభకు సంబంధించి రూట్‌మ్యాప్, ఏ గ్రామానికి ఎటువైపు చేరుకోవాలి, వాహనాల పార్కింగ్, తదితర సౌకర్యాలపై చర్చించారు. ఎవరూ ఇబ్బంది పడకుండా, రాకపోకలకు అంతరాయం లేకుండా సభాస్థలికి చేరుకోవాలని సూచించారు. పాణ్యం నియోజకవర్గం నుంచి వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కరుణాకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, ఎల్లగౌడ్, బాబు, రాజన్న, జాకీర్‌హుసేన్, శేషారెడ్డి, శేషయ్య, రవి రెడ్డి, జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభను విజవంతం చేద్దాం

గడివేముల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 28న నంద్యాలలో నిర్వహించే మేమంతా సిద్ధం బస్సుయాత్రను విజయవంతం చేద్దామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గడివేములలోని పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకుడు జగనన్నను సీఎంగా మళ్లీ గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, పార్టీ అధ్యక్షుడు శివరామిరెడ్డి, సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామకృష్ణారెడ్డి, ఐసాని సునీల్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ రమణమూర్తి

కల్లూరు : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రమణమూర్తి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వేసవిలో తాగునీటి అవసరాలపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనాథ్‌రెడ్డి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి బోర్లు, మోటార్లు తదితర సమస్యలు ఉంటే తెలియజేయలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రవికిషోర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి





రంగల్‌దర్వేశ్‌ఖాద్రిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే. భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కాటసాని

గడివేముల: మండలంలోని ఒండుట్ల గ్రామ సమీపంలో వెలసిన శ్రీరంగనాయ, రంగల్‌దర్వేశ్‌ఖాద్రి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. స్వామివార్ల తిరునాల సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రంగస్వామి, రంగల్‌దర్వేశ్ ఖాద్రి స్వామివార్లను కులమతాలకు అతీతంగా దర్శించుకోవడం విశేషమన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకార్యాలు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు రూ.2 కోట్లతో తారు రోడ్డు వేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం శ్రీలక్ష్మీసమేత రంగనాయకస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శివానందరెడ్డి ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రసాదాలు అందించారు. యాగంటి శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ అధ్యక్షురాలు కాటసాని ఉమామహేశ్వరమ్మ గారిచే తిరునాలకు వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమద్దమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ కత్తి తులశమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు మేఘనాధరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్‌డ్ తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. శ్రీ చెన్నసోమేశ్వర స్వామి రథోత్సవం



పోలకల్‌లో వైభవంగా సాగుతున్న శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం



స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తులు

సి.బెళగల్: మండలం పరిధిలోని పోలకల్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున శ్రీ చెన్నసోమేశ్వర స్వామి రథోత్సవాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త పద్మనాభ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి గ్రామంలో పాత పెద్దమ్మ ఆలయం నుంచి బయలుదేరిన కుంభం కాగును భక్తులు, ఉత్సవ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో, మేళతాలాలతో సోమవారం తెల్లవారుజాము 3 గంటలకు ఆలయానికి చేర్చారు. అనంతరం భారీ జనసందోహం మధ్య స్వామి వారి మహా రథోత్సవం కనుల పండువగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్‌ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో గట్టి పోలీస్ బందోబస్తును నిర్వహించారు.

నేడు సంతానప్రాప్తి ప్రసాదం పంపిణీ

పోలకల్ గ్రామంలో శ్రీ చెన్నసోమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేకంగా చెప్పుకునే సంతాన ప్రాప్తి ప్రసాదం పంపిణీ కార్యక్రమం మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు పూజారి చంద్రశేఖర్ శర్మ తెలిపారు. సంతానంలేని వారు భార్యభర్తలు జంటగా మంగళవారం ఉదయం 8 గంటలలోపు ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఆలయానికి చేరుకోవాలని పూజారి తెలిపారు. అదేవిధంగా మంగళవారం సాయంత్రం స్వామి వారి పారు వేట కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బీచుపల్లయ్య నిర్వహించనున్నారు. గ్రామంలో వసంతోత్సవం నిర్వహించి సాయంత్రం పెద్ద బావిలో స్వామివారి ఉత్సవ మూర్తుల చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

అభివృద్ధి చేసే నాయకుడికి అండగా ఉండండి



పాణ్యం ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న కాటసాని ఉమామహేశ్వరమ్మ

పాణ్యం: నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన నాయకుడికి అండగా ఉండాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. సోమవారం పాణ్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ భృంగీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం కాలనీలో మొదటి రోజు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కాలనీలో ప్రతి గడపకు వద్దకు వెళ్లి కరపత్రాలు అందించి అభివృద్ధి, సంక్షేమం గురించి తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనలో ఎక్కడా దళారీ వ్యవస్థకు ఇవ్వకుండా, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించే నాయకుడికి ప్రజలందరూ అండగా నిలబడాలన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో ప్రజలకు నేనున్నాంటూ ప్రజల మధ్యకు వచ్చి, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నాయకుడు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గత ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పటికీ ఇప్పటికి గ్రామాలు, వీధులు, బడులు, కార్యాలయాలు, ప్రజలకు సేవలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఇదీ కేవలం ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలోనే సాధించిన మార్పు అని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు ప్రజలు తేడా గమనించాలని కోరారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి అండగా నిలబడి 2024లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కన్యకా పరమేశ్వరి దేవాలయం, బోయపేట, వైఎస్సార్ విగ్రహం వద్ద ప్రధాన వీధితో పాటు పలు వీధుల్లో పర్యటించారు. పలువురు మహిళలు ఆమెకు పసుసుకుంకుమ ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, కర్నూలు డిప్యూటీ మేయర్ రేణుక, సుబ్బరాయుడు, జాకీర్, కృష్ణమూర్తి, రమణయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

కర్నూలు (సిటీ) : ప్రభుత్వ సేవలను ప్రజల దరికి చేర్చుతున్న వలంటీర్ల గురించి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఆ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడటం సరి కాదని కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. టీడీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. సోమవారం ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వలంటీర్ల సేవలను దేశంలోని ఇతర రాష్ట్రాల పాలకులు ప్రశంసిస్తుంటే స్థానికంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. కరోనా సమయంలో వారు అందించిన సేవలను గుర్తుకు తెచ్చుకోవాలని చెప్పారు. ఓటమి భయంతో వలంటీర్లను స్లీపర్ సెల్స్, టెర్రరిస్టులంటూ వ్యాఖ్యనించిన శ్రీకాళహస్తి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా సుధీర్‌రెడ్డి వెంటనే వారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కన్వీనర్ మహబూబ్ బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు డి.వాసు, వైస్ ఎంపీపీ నెహెమియా, మాజీ ఎంపీటీసీ చిన్నలక్ష్మన్న, ఉల్చాల సర్పంచు విద్యాసాగర్, ఎంపీటీసీ బి.హనుమంతు, ప్రభుదాసు, మల్లికార్జున, దావీదు, కేశవరెడ్డి, రంగారెడ్డి, బుజ్జన్న, జయన్న, ఈరన్న పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీలో భారీగా చేరికలు



కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్ సమక్షంలో పార్టీ కండువాలతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు

కర్నూలు (సిటీ): కోడుమూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. సోమవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచు పెరుగు భాస్కర్‌రెడ్డి, పెరుగు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రామ్‌నాథ్ రెడ్డి, అఖిలేష్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 200 కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీలో చేరాయి. వీరందరికీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పేద వాడి గురించి ఆలోచన చేయలేదని, సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలకు, టీడీపీ కమిటీలకు మామూళ్లు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదని వారు అన్నారు. ప్రస్తుత జగనన్న ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకం తమ ఇంటి గడప దగ్గరకే వస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కుడా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మరోసారి జగనన్న సీఎం అయితేనే సంక్షేమ పథకాలు పేదవాడికి అందుతాయని చెప్పారు. టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దన్నారు. పార్టీలో చేరిన వారిలో వేణుగోపాల్ బ్రదర్స్, అయ్యన్నమూర్తి, బోయ దుబ్బన్న, మాజీ సర్పంచు కారం నాగన్న, బోయ రామాంజనేయులు, రాజు, మద్దిలేటి, రాజగోపాల్, రాముడు, పెద్ద మద్దిలేటి, అర్జునుడు, సంజీవనాయుడు, వెంకటేష్, శంకర్, మనోహర్ ఉన్నారు.

బూడిదపాడు నుంచి వంద కుటుంబాలు చేరిక...

గూడూరు రూరల్ : గూడూరు మండల పరిధిలోని బూడిదపాడు గ్రామంలో కోట్ల వర్గానికి చెందిన వంద కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సతీష్, ఎంపీగా బీవై రామయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీసీ కె.శ్రీనివాసులు, మాజీ సర్పంచు ఎం.అయ్యన్న, ఉల్లెక్కి వెంకటరాముడు, వార్డు మెంబర్ వెంకటేశ్వర్లు, జి.రంగన్న, కె.గిడ్డయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎం.సుంకయ్య, వి.రామకృష్ణ, ఎం.దానమయ్య, ఎం.సుధాకర్, బి.రంగన్న, కె.సాయన్న, బి.సుధాకర్, బి.రాఘవేంద్ర, బి.సురే ష్, ఎం.రాము, ఎం.సురేష్, కె.కొండన్న, బి.మాద న్న, పింజరి దౌలసావు, పింజరి బాపన్ సావు, పింజరి మాంసావు, పింజరి మౌలాలి, జోగు బ్రహ్మ య్య, బి.సుధాకర్, కె.చిన్న వెంకటేశ్వర్లు, బి.మధు, ఎం.అనిల్, ఎం.ఆకోన్, బి. శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.కొండారెడ్డి, ఎం.రామకృష్ణ, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీల ప్రారంభం



బండ లాగుతున్న వృషభాలు



పోటాపోటీగా సాగుతున్న పొట్టేళ్ల పోటీలు

సి.బెళగల్: శ్రీ చెన్న సోమేశ్వర స్వామి వారి ఉత్సవాలలో భాగంగా మండలంలోని పోలకల్ గ్రామంలో సోమవారం పాలపళ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలలో 24 జతల ఎద్దులు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు వరుసగా 5 స్థానాలలో రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5 వేల చొప్పున నగదు బహుమతులను దాతలు ఎద్దుల యజమానులకు మంగళవారం అందజేయనున్నారు. అదేవిధంగా గ్రామంలో నిర్వహించిన పొట్టేళ్ల పోటీలు పోటాపోటీగా సాగాయి. పోటీల్లో 24 పొట్టేళ్లు పాల్గొన్నాయి. మంగళవారం న్యూకేటగిరీ బండసైజు ఎద్దులు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. కాగా ఇతర ప్రాంతాల నుంచి పోటీలలో పాల్గొనేందుకు, తిలకించేందు వచ్చిన ప్రజలకు, రైతులకు గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు భోజన సౌకర్యం కల్పించారు. పోటీలకు వాఖ్యాతలుగా వేమారెడ్డి, శ్రీనివాసులు వ్యవహరించారు.


తండ్రి గెలుపే లక్ష్యంగా తనయుడి ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని శివనరసింహారెడ్డి

కల్లూరు : పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆయన తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి జోరుగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం కల్లూరు అర్బన్ 32వ వార్డులో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వార్డులోని నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శివనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులు, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

కురువల సమస్యల పరిష్కారానికి సిద్ధం



ఎమ్మెల్యే కాటసానిని కలిసిన కురువ సంఘం నేతలు

కర్నూలు(అర్బన్): జిల్లాలో కురువలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధం అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, కోశాధికారి కేసీ నాగన్న, నగర అధ్యక్షుడు తవుడు శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ సుంకన్న తదితరులు ఎమ్మెల్యే కాటసానిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు శ్రీశైలంలోని శ్రీ అఖిల భారత కురువంశ నిత్యాన్నదాన సత్రానికి సంబంధించిన సమస్యలను వివరించారు. సత్రం విషయంలో ఇప్పటికి కొందరు తెలంగాణకు అనుకూలంగా ప్రవర్తిస్తున్న తీరు చాలా దారుణంగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, వై. బాలనాగిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రత్యక్షంగా మిగిలిన వారు పరోక్షంగా తమకు సహకారం అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే సత్రం విషయంలో సహకారం అందిస్తున్న వారికి విధేయతగా ఉండాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు పెద్దపాడు పుల్లన్న, కె.బీరప్ప, కె.హరిదాసు, బీసీ తిరుపాలు, బి. మద్దిలేటి తదితరులు ఉన్నారు.

కొత్త పనులు చేపట్టకండి

కర్నూలు సిటీ: మనబడి నాడు- నేడు కింద పాఠశాలల్లో మొదటి, రెండో విడతల్లో చేపట్టి వివిధ దశల్లో ఉన్న పనులు కొనసాగించవచ్చునని, కొత్త స్కూళ్లలో కొత్తగా పనులు చేపట్టరాదని పాఠశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కమిషనర్ కాటమనేని భాస్కర్ స్పష్టత ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన మొదటి, రెండో విడత కింద చేపట్టిన పనులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఏమైనా అడ్డు వస్తుందా అని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పష్టత ఇచ్చారు.

రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం

కర్నూలు (టౌన్) : నగరంలోని స్థానిక నంద్యాల చెక్‌పోస్టు బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదురుగా 300 ఎంఎం డయా పైప్‌లైనకు మరమ్మతులు చేపడుతున్నందున రెండు రోజుల పాటు మంచినీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26, 27 తేదీల్లో గణేష్‌నగర్, రెవెన్యూ కాలనీ, చంద్రశేఖర్ నగర్, మారుతీనగర్, బృందావన్ నగర్, సరస్వతీ నగర్ జయరాం నగర్, ధనలక్ష్మీనగర్, వాసవీనగర్, బీటీఆర్ నగర్, మాధవి నగర్, కమల నగర్, శ్రీలక్ష్మీనగర్, శ్రీనగర్ కాలనీ, ఎన్‌జీవో కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ (వార్డులు 19,20)లకు మంచి నీటి సరఫరా ఉండదని తెలిపారు.

కొత్తూరులో చలువ పందిళ్ల ఏర్పాటు



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలువపందిళ్లు

పాణ్యం : మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లి సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు చలువపదింళ్లు ఏర్పాటు చేశారు. వేసవికాలం ప్రారంభం కావడం, తీవ్ర ఎండల తాపం ఉండడంతో భక్తులకు నిడనిచ్చేలా పందిర్లు వేశారు. క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు నీడతో పాటు మంచినీటిని అందుబాటులో ఉంచారు.